# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 2 | మే | 2024 | పేజీలు : 6


## రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా

- ఓటర్లను ప్రలోభ పెడితే చట్ట ప్రకారం కేసులు నమోదు
- ప్రజలందరూ నిర్భయంగా ఓటు వేసే విధంగా మనోధైర్యాన్ని నింపాలి
- పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగే విధంగా పటిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలి
- జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు




2లో



# అర్ధరాత్రి యధేచ్ఛగా...

# బెల్టు షాపుల దందా...!

■ భద్రాచలం, ప్రజాజ్యోతి

- రాష్ట్ర స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు..?
- గ్రామస్థుల పై బెల్ట్ షాప్ నిర్వహకుడు దాడి...?



అర్ధరాత్రి కావొస్తున్నా యధేచ్ఛగా బెల్ట్ షాపుల దందా భద్రాచలం పట్టణంలో మాత్రమే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో ఆరు కాయలు మూడు పువ్వుల్లాగా కొనసాగుతుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల కోడ్‌ని సైతం లెక్కచేయని మద్యం సిండికేట్ దారులు సంబంధిత అధికారులు అండదండలతోనే ఈ వ్యవహారాన్ని అంతా కొనసాగిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానికులు. అందుకు అనుగుణంగానే పట్టణంలో అర్ధరాత్రి కావస్తున్న కూడా అనేక బెల్ట్ షాపులు బార్ల తెరిచి అక్రమ మద్యాన్ని అధిక రేట్లకు విచ్చలవిడిగా అమ్ముకుంటూ, సిండికేట్ వ్యాపారస్తులు జేబులు నింపుకుంటూ ఉంటే, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు అంటూ తీవ్రంగా విమర్శిస్తున్న ప్రజలు..



2 లో

## పారదర్శకంగా లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు చర్యలు

- ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహణకు ఏర్పాటు..
- పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ క్యాస్టింగ్, సిసి టివి కేమేరాల ఏర్పాటుకు చర్యలు..
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




2లో

## బీఆర్ఎస్ అధినేత రోడ్ షో కోలాహలం

-విశేషంగా తరలొచ్చిన ప్రజలు



5లో ▶

# రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 1, ప్రజాజ్యోతి

రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకుని ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా భాద్యతగా పనిచేయాలని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. బుధవారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో జిల్లా పోలీస్ అధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో ఏర్పాటు చేసిన చెక్పోస్టుల వద్ద విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ మొదలైన దగ్గర నుండి ఎన్నికల సంఘం ప్రతి కదలికను నిశితంగా పరిశీలిస్తుందని తెలియజేసారు. ఎన్నికల విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల బందోబస్త్ మరియు ఇతర విధుల గురించి ఎవరికైనా సందేహాలు ఉంటే వెంటనే సంభందించిన అధికారులతో మాట్లాడి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పాతనేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా వారు ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను, రూట్ మ్యాప్ ను గురించి తమ సిబ్బందికి ముందుగానే వివరించి వాటిని సందర్శించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, డీఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్, రవీందర్ రెడ్డి, చంద్రభాను, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా మేడే సంబరాలు




భద్రాచలం, 01 మే, ప్రజా జ్యోతి:

టిఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మేడే సందర్భంగా అరుణ పతాకం ఆవిష్కరించిన సీనియర్ నాయకులు ఎస్ ఎన్ వి ఆర్ రాజా శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బి రాజు మాట్లాడుతూ శ్రమను గుర్తించాలని, గౌరవించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ కార్మికుల పనికి తగిన వేతనాలు చెల్లించాలని, కార్మికుల యొక్క ఆరోగ్యం మరియు భద్రతకు భరోసా కల్పించాలని, "మేం ఉద్యోగులం, కార్మికులం కాదు "అనే భావం నుండి బయటికి రావాలని, కార్మిక చట్టాల రక్షణ కోసం పోరాటాలలో ఉద్యోగులు సైతం పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సబ్ కమిటీ కన్వీనర్ బి బాలు , జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్ , దుమ్ముగూడెం ప్రధాన కార్యదర్శి సంఘం శ్రీనివాస్, బూర్గంపాడు అధ్యక్షులు ఎం సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి టి రమేష్ , దుమ్ముగూడెం ఉపాధ్యక్షులు ఐ అనసూయ , చర్ల మండల నాయకురాలు ఎన్ ఆశాలత , దుమ్ముగూడెం మండల నాయకులు ఎం మోహన్, అశ్వాపురం నాయకులు కొమరం శ్రీనివాస్, భద్రాచల మండల కార్యదర్శి ఏ రమేష్ పాల్గొన్నారు.

# అర్ధరాత్రి యధేచ్ఛగా... బెల్టు షాపుల దందా..?

భద్రాచలం, 01 మే, ప్రజా జ్యోతి

పెద్ద ఎత్తున ఈ బెల్ట్ దందా కొనసాగిస్తూ ఉంటే, ఎన్నికల కోడ్ ని కూడా పాటించకుండా, కనీస పర్యవేక్షణ చేయకపోగా వాట్సప్ ద్వారా ఈ బెల్ట్ దందా కు సంబంధించి వీడియోలు ఫోటోలు పంపించి ఫిర్యాదులు చేసిన కూడా, స్థానిక సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ శాఖకు సంబంధించిన తెలంగాణ రాష్ట్ర స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసైనా ఈ అక్రమ మద్యం వ్యాపారానికి అడ్డుకట్ట వేసేందుకు స్థానికులు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### గ్రామస్థులపై బెల్ట్ షాప్ నిర్వహకుడు దాడి...?

దుమ్ముగూడెం మండలం, సీతానగరం గ్రామంలోని ఒక బెల్ట్ షాప్ లో కల్తీ మద్యం అధిక రేట్లకు అమ్ముతున్నారని బెల్ట్ షాప్ నిర్వాహకున్ని నిలదీసిన గ్రామానికి చెందిన యువకులు. ప్రశ్నించిన యువకులపై బెల్ట్ షాప్ నిర్వాహకుడు దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి సీతానగరం గ్రామంలో జరిగిందని వార్తలు గుప్పుమన్నాయి. దీంతో దాడికి పాల్పడ్డ నిర్వాహకులపై ఫిర్యాదు చేసేందుకు బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లినట్లు సమాచారం అందుకున్న సిండికేట్ మాఫియా ఇరువర్గాలను పిలిచి సెటిల్మెంట్ చేసి విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడినట్లు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చించుకుంటున్న ప్రజలు. పట్టణాల నుంచి గ్రామాల వరకు సమయం తో పని లేకుండా, రాత్రి పగలు కొనసాగుతున్న బెల్ట్ షాపుల వల్ల ప్రతిరోజు అనేక చోట్ల గొడవలు, వివాదాలు, కొట్లాటలు జరుగుతూ సాధారణ ప్రజలు మరియు మహిళలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేకున్న చేస్తున్న ఈ మద్యం మాఫియాని నిర్మూలించాలని డిమాండ్ చేస్తున్న స్థానికులు.

## కార్మికులందరికీ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు : తెల్లం వెంకట్రావు

భద్రాచలం, 01 మే, ప్రజా జ్యోతి



ఈరోజు భద్రాచలంలో తాపి వర్కర్స్ యూనియన్ ఆఫీస్ లో జెండా ఎగురవేసిన మే డే సందర్భంగా ప్రపంచ కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాచలం శాసనసభ్యులు. డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ కార్మికులంతా కలిసికట్టుగా పనిచేసి ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్మిక దినోత్సవం సందర్భంగా తాపీ వర్కర్స్ యూనియన్ వారి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రత్నం నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్,ఎం డి నవాబ్,పెద్దినేని శ్రీనివాస్,ట్రెడ్ ఎలక్ట్రికల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చుక్కసుధాకర్, యూత్ నాయకులు గాడి విజయ్,మాచినేని భాను, మహిళా నాయకురాలు జాస్తి గంగాభారతీ,పి. శారద,యస్ కె రసూల్ బీ,యస్ కె ఫయజ్, తాపి వర్కర్స్ యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు...

## పారదర్శకంగా లోక్ సభ ఎన్నికల నిర్వహణకు చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 01, ప్రజాజ్యోతి:

లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఐ డి ఓ సి నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, అదనపు కలెక్టర్ లు డి వేణుగోపాల్, విద్యాచందన లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ స్థానానికి పోటిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించామని, ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ, ఓటరు తుది జాబితా రూపొందించి గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులకు అందజేశామని, ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్ కు అందేలా బూత్ స్థాయి అధికారులతో పంపిణీచేస్తున్నామని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెండింగ్ లో ఉన్న 1889 ఓటరు గుర్తింపు కార్డులు మరో 4 రోజుల్లో వస్తాయని, వాటిని త్వరితగతిన పంపిణీ చేస్తామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో 35 మంది, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 23 అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 1105 పోలింగ్ కేంద్రాలకు గాను ఇప్పటివరకు1385 బ్యాలెట్ యూనిట్లు,1385 కంట్రోల్ యూనిట్లు,1551 వివి ప్యాడ్లు కేటాయించడం జరిగిందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేశామని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని, మే 4 నుంచి హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని, ఓటర్ల సీక్రసీ సంరక్షణకు చర్యలు తీసుకుంటామని, హెూమ్ ఓటింగ్ షెడ్యూల్, వివరాలు పోటీలో ఉన్న అభ్యర్థులకు అందజేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్ కు పోలింగ్ సామాగ్రి తరలించేందుకు ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన భద్రతతో ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, క్రిటికల్, అర్బన్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కేమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికలలో ప్రలోభాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని, స్టాటిక్ సర్వే లెన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నాయని, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. గతం కంటే పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని, ఓటింగ్ లో ప్రతి వర్గానికి చెందిన ప్రజలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, పరిశ్రమలు, విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, వివిధ సంఘాలతో ఓటింగ్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎలక్షన్ సూపరింటెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్**




జూలూరుపాడు, మే 01, ప్రజాజ్యోతి

ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించు కోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర. నరేంద్ర కుమార్, సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. 138 మేడే సందర్భంగా మండల వ్యాప్తం గా జూలూరుపాడు, వెంగన్నపాలెం, గుండెపుడి, పాపకొల్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా నగరం హే మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు, వారి గుండాలు, పోలీసులు జరిపిన తుపాకుల కాలుపులో చనిపోయిన వారి రక్తం తలసి ఎగిరిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పౌర ప్రజాసౌమ్య పాలన అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగు తుందని కార్మిక వర్గం దిశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదాలకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చిందని అన్నారు, పెన్షన్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలి, ఆటో, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల చెల్లించాలని, ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని,సింగరేణి కాంటాక్ట్ కార్మికులను ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను పర్మనెంట్ చేయాలని, సింగరేణిలో గుర్తింపు పత్రం ఇవ్వాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ ఉద్యోగుల సిసిఎస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం కార్మికులకు 26,000 కనీస వేతనం చెల్లించాలని, అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని బ్యాంకులను కుదించారదని, గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని, అన్ని రకాల కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు , ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఎల్లంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, షేక్ చాంద్ పాషా, గుడిమెట్ల సీతయ్య, చెరుకు మళ్ళీ రాజేశ్వరరావు, గుండె పిన్ని మధు, కొండ వీరయ్య , తాతా నరసింహారావు, బడుగు వీరస్వామి,పగడాల అఖిల్,పసుపులేటి పవన్, కత్తి గోపి, బరగడ రమేష్, కల్లోజి భాస్కర్, ఇల్లంగి జల్లిట్, బర్ల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయుసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**- కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపిన లేళ్ల వెంకటరెడ్డి**

జూలూరుపాడు, మే 01, ప్రజాజ్యోతి,

జూలూరుపాడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. హమాలి సంఘం నాయకులు కాకటి లక్ష్మీనారాయణ ఐ ఎన్ టి యు సి పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మేడే స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. కార్మికుల నిరుద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేస్తుందని, కొద్దిరోజుల్లో జరగనున్న పార్లమెంటు ఎన్నికలల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మధు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, నర్వినేని పుల్లారావు, దుద్దుకూరు నరసింహారావు, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు, మోదుగు సుగుణ రావు, వేమూరి కనకయ్య, దేవరకొండ కిరణ్, మాలోత్ రాందాస్ నాయక్, మరియు ఐ ఎన్ టి యు సి అనుబంధ సంఘాలైన ఆటో వర్కర్స్ యూనియన్, రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, హమాలి వర్కర్స్ యూనియన్, సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్, గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, కార్మికులు పాల్గొన్నారు.



# ఓటు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిన గురుకుల విద్యార్థులు

మణుగూరు, మే 01, ప్రజాజ్యోతి

మిట్టగూడెం లోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ బాలుర కళాశాల విద్యార్థులు బుధవారం మే 13న జరుగు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మిట్టగూడెం గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీని, మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి. స్వప్న కుమారి మాట్లాడుతూ నూతన సమాజ నిర్మాణాన్ని గురించి ఓటు వేసే అవకాశాన్ని ఎప్పటికీ కోల్పోవద్దని, ఇది మన దేశానికి మనం చేసే సహకారమని అన్నారు. అలాగే బలమైన దేశాన్ని సృష్టించేందుకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు "ఓటు ముద్దు నోటు వద్దు" "ఓటు హక్కు మనందరి బాధ్యత" "నవ సమాజాన్ని నిర్మిద్దాం ఓటు హక్కును వినియోగించుకుందాం" అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి విద్యార్థులు, ఎన్సిసి కేర్ టెకర్ ఎన్ అనూష, పిఐ స్టాఫ్ కె శేఖర్, ఎన్ఎస్ఎస్ బృందం ఎం మనీషా, ఎం బాలాజీ, పి రమాదేవి, సురేష్ అజ్మీర పాల్గొన్నారు.




# మేడే జెండా ఆవిష్కరించిన కాపుకృష్ణ



కొత్తగూడెం క్రైమ్, మే 1, ప్రజాజ్యోతి

టీబీజీకేఎస్ ఆఫీసులో మేడే సందర్భంగా ఉదయం 9 గంటలకు టీబీజీకేఎస్ రామవరం ఆఫీసులో మేడే జెండా ఆవిష్కరించడం జరిగింది. టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ రీజినల్ సెక్రెటరీ కూసాని వీరభద్రం మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉండాలని ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి టీబీజీకేఎస్ యూనియన్ ముందుంటుందని, ఇప్పటివరకు టీబీజీకేఎస్ యూనియన్ అవతరించిన నాటి నుండి గుర్తింపు సంఘముగా ఉన్న నాటి నుండి కార్మికుల అనేక హక్కులు సాధించి పెట్టడం జరిగిందని దాదాపు కార్మిక పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా 14 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, డైరెక్ట్ నోటిఫికేషన్ ల ద్వారా 6000 ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. పెండింగ్లో ఉన్న మెడికల్ ఆన్ ఫిట్ అయ్యి సీరియల్ లో ఉన్న 3200 మందికి కార్మిక డిపెండెంట్లకు ఒకే దఫా ఉద్యోగాలు కల్పించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిది టిబిజికేఎస్ యూనియన్ అని అన్నారు. ఈ విధంగా 23200 మందికి ఉద్యోగాలు రాకుండా ఉండి ఉండేది ఉంటే సింగరేణి సంస్థలో 16 వేల మంది ఉద్యోగులు మాత్రమే ఈనాటికీ ఉండేవాళ్ళు అని అన్నారు. కార్మికుల పక్షాన ఉంటూ కార్మికుల నోట్లో నాలుకగా మెదులుతుందని అన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు తోగరు రాజశేఖర్ టీబీజీకేఎస్ నాయకులు తుమ్మ శ్రీనివాస్, గడప రాజయ్య, బూర్గుల రవికుమార్, విజయ్,మురళి, బెనర్జీ,వెంకటేష్, జైపాల్, సూరజ్, శైలేష్, అరుణ్, అమరేందర్, చందు బిఆర్ఎస్ నాయకులు కాజా తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన పార్థివ దేహాలకు నివాళులర్పించిన జెడ్పీటీసీ



బూర్గంపహాడ్ మే 01 ప్రజా జ్యోతి

బూర్గంపాడు మండలంలోని నకిరిపేట గ్రామంలో శీలం శ్రీను అమ్మ గురవమ్మ (75) సంవత్సరాలు అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి మృతురాలి పార్థివ దేహానికి నివాళులర్పించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం టేకుల చెరువు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన మిడిదొడ్ల రాఘవులు (80) సంవత్సరాలు విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మృతుడి పార్దేవ దేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత పరామర్శించి ధైర్యం చెప్పారు . కార్యక్రమంలో నకిరిపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోళ్ల వీరన్న, టేకుల చెరువు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దర్గయ్య పార్టీ నాయకులు బోళ్ల వెంకన్న, కేలోత్ శివ, బానోత్ కృష్ణ, చినాల రామన్న, బానోత్ సురేష్, గ్రామ పెద్దలు , వారి బంధువులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

బూర్గంపహాడ్ మే 01 ప్రజాజ్యోతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఇల్లెందు సింగరేణి గెస్ట్ హౌస్ లో పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ బుధవారం నాడు బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత మర్యాద పూర్వకంగా కలిశారు... ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ , లక్ష్మీపురం గ్రామపంచాయతీ మాజీ వార్డ్ నెంబర్ పాలం దివాకర్ రెడ్డి యువనేత యారం పున్నారెడ్డి, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా మేడే వేడుకలు



బూర్గంపహాడ్:మే,01 ప్రజాజ్యోతి

ప్రపంచ కార్మికుల దినోత్సవం 138 వ మేడే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బూర్గంపాడుమండలం లో సారపాక ఐ.టి.సి.పి.ఎస్.పి.డి గేటు ముందు బసవప్ప క్యాంపు సారపాక సెంట ర్ తాపీ మేస్త్రీలు హెల్పర్ అడ్డ. లక్ష్మీపురం పీమాకిన్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ కార్మికులు సంఘలు మరియు బూర్గంపాడు ప్రధాన సెంటర్లో ఏ ఐ టి యు సి సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి వాడ వాడలో ఎర్ర జెండా ఎగురవేశారు ఈ సందర్భం గా మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరావు ఏఐటీయూసీ జిల్లా నాయకులు కె.వి. రావు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గానికి 8 గంటల పని దినం కార్మిక చట్టాలు పనికి తగిన జీతం యూనియన్స్ ఏర్పాటు లాంటి ఎన్నో హక్కుల కోసం పోరాడిన జెండా ఎర్ర జెండా అని అన్నారు , అమెరికా దేశం చికాగో లో పుట్టిన మేడే ఉద్యమ స్ఫూర్తి ప్రపంచానికే ధిక్ చూసి గా ఏర్పడింది అని ఏఐటీయూసీ 1920 లో ఏర్పాటు చేసి దేశం లో అనేక కార్మిక ఉద్యమాలు చేసి హక్కుల సాధించిన చరిత్ర ఉన్నది అని అన్నారు , ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు. ఏ ఐ టి యు సి అధ్యక్షులు సాజిద్ బర్ల వెంకటేశ్వర్లు గడ్డం వెంకటేశ్వర్లు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జహీర్ .వంకాయలపాటి నాగేశ్వరరావు. వహీద్ బాలకృష్ణ .ఏడుకొండలు. బేగం ముంతాజ్ .తాపీ మేస్త్రి సంఘం శివ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గిన్నారు.

## మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినోత్సవం:జడ్జి



ఇల్లందు, మే 1, ప్రజాజ్యోతి:

మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినోత్సవమని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణంలో ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మేడే దినోత్సవ సందర్భంగా న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి మాట్లాడుతూ మేడే అంటే కార్మికుల పోరాటమని, కార్మికుల ఐక్యత గుర్తిస్తాయని పేర్కొన్నారు. మన భారతదేశంలో 1923లో మొదటిసారిగా మేడే ను ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటి నుంచే కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం మొదలైందని, అప్పటి నుంచి మేడే ను పాటించడం వలన కార్మిక వర్గానికి కొత్త వెలుగును అందించినట్లు అయిందని తెలిపారు. అదేవిధంగా కార్మిక పోరాటాల ఫలితంగా వారంలో 48 గంటలు పనిచేసే గంటలు, వారంలో ఒక పూట విశ్రాంతి, కనీస వేతనం, మహిళా ఉద్యోగులకు కూడా సమాన వేతనం సాధించుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు రావు, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాది తుమ్మలపల్లి ప్రభాకర్, జూనియర్ న్యాయవాదులు మారే మురళీకృష్ణ, పి. ధనుంజయరావు, మూడు వినోద్, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వాడవాడలా ఘనంగా మేడే వేడుకలు

-ప్రభుత్వ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారు
-మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకుందాం
-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య



అశ్వారావుపేట, మే 01, ప్రజాజ్యోతి:

కేంద్ర ప్రభుత్వంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తూ పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమైన చర్యని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో హమాలీ అడ్డా, జిసిసి, పంచాయతీ, కార్యాలయ, భవననిర్మాణ కార్మికులు, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కార్మికుల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ చేపట్టి,'మే'డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ హక్కుల కోసం ప్రశ్నించిన పోరాడిన ఉద్యమించిన అక్రమంగా కేసులు పెడుతున్నారని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిబంధనలను రూపొందించి వారి గుప్పెట్లో కార్మికుల కష్టాన్ని పెడుతున్నారన్నారు. ప్రభుత్వ సంపదలను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతూ కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని అందుకోసం కార్మిక చట్టాలను సైతం కొన్నిటిని సవరిస్తూ కొన్ని రద్దు చేస్తున్నారన్నారు. మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను రక్షించుకుందామని కార్మిక రాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులు రక్షించుకోగలుగుతామని కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, సిపిఎం మండల కార్యదర్శి బుడితి చిరంజీవి నాయుడు, సిఐటియు మండల కన్వీనర్ నరసింహారావు ,అప్పన్న, నాగేంద్రరావు, ఏసు, రవి, రజిని, వాణి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




# ముకుందాపురం విశ్వశాంతి విద్యార్థుల విజయభేరి

-పది ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు
-అభినందనలు తెలిపిన పాఠశాల యాజమాన్యం





ఇల్లెందు, మే 1, ప్రజాజ్యోతి:

ఇల్లెందు మండలం ముకుందాపురం గ్రామంలోని విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు మంగళవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో విజయభేరి మోగించారు. అతి తక్కువ ఫీజులతో సాధారణ విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో శిక్షణ ఇచ్చి పట్టణాల కంటే ధీటుగా ఫలితాలను సాధించారు. మండలంలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన పిన్నబోయిన కోటేశ్వరరావు కూతురు పిన్నబోయిన ప్రవళిక 9.7 జిపిఎ, మామిడిగుండాల ఏరియా బోటిగుంపు గ్రామానికి చెందిన సామాన్య రైతు కమటం సదయ్య కుమారుడు కమటం యశ్వంత్ 9.7 జిపిఎ సాధించి గ్రామీణ ప్రాంతంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ ఇద్దరి తో పాటు మరో ఐదుగురు కూడా తొమ్మిది పాయింట్ల కు పైగా సాధించారు. ముప్పై సంవత్సరాల చరిత్ర ఉన్న విశ్వశాంతి విద్యాలయంలో చదివిన అనేక మంది విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత శిఖరాల్లో ఉండటం విశేషం. అతి తక్కువ ఫీజులతో పట్టణాల లోని కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా మంచి విద్యను అందిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల పలువురు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తున్నారు. విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్, ప్రిన్సిపాల్ తుమ్మలపల్లి రమాదేవి లు విద్యార్థులను అభినందించారు.





# మేడే సందర్బంగా ప్రతిభా పురస్కారాలు అందజేసిన టీఎన్టీయుసీ

బూర్గంపహాడ్, మే 01, ప్రజాజ్యోతి

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లో గల ఐటీసీ పిఎస్పీడీ నందు టిఎన్టియుసి మిత్రపక్షాల ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా అన్ని యూనియన్లు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జెండా ఆవిష్కరణ అనంతరం టి ఎన్ టి యు సి, మిత్రపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఐఐటి, ఎన్ఐటి,నీట్ నేషనల్స్ ఇన్స్టిట్యూట్ లో సీటు సంపాదించిన విద్యార్థులకు, ఇంటర్మీడియట్ ఫస్టియర్ సెకండ్ ఇయర్ నందు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన కార్మికులకు పురస్కారాలు అందజేయడం జరిగింది. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న కొంతమంది కాంట్రాక్ట్ కార్మికులకు యూనియన్ తరపున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఐటిసి పిఎస్పిడి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, చైర్మన్ గల్లా నాగభూషయ్య,ఎండి అజీజ్, చావా మహేశ్వరరావు, కరి రాజేంద్రప్రసాద్,ముక్కు జీవన్ రెడ్డి,అనిల్ కుమార్,పోటు నరేష్ ,మిత్రపక్షాల నాయకులు, కార్యవర్గ సభ్యులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం: మంత్రి తుమ్మల





**టేకులపల్లి, మే 1, ప్రజాజ్యోతి:**

త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు ఖాయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుదవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి చేయాలంటే బలరాం నాయక్ ను మించిన వాళ్లు లేరని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మరెన్నో పథకాలు, అభివృద్ధి పనులు చేయించుకోవచ్చని పేర్కొన్నారు. త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని అన్నారు. రాహుల్ గాంధీ తాతల నుంచి సోనియమ్మ వరకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చే వరకు ప్రజల కోసం పనిచేస్తున్న కుటుంబమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 4 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలల్లో 85 శాతం పనులు పూర్తి చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వనీదేనని, ఆగస్టు 15వ తారీకు రూ. 2 లక్షల రైతులకు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి తుమ్మల సమక్షంలో పలువురు ఎంపీటీసీ, ఎంపీపీలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా నాయకులు కోరం సురేందర్, టేకులపల్లి మండల అధ్యక్షుడు బి. దేవా నాయక్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

- లోక్ సభ ఎన్నికల్లో బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ నాయకులు మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారు
- కేంద్రంలో కాంగ్రెస్ గెలిస్తే గుండాల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- గుండాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**గుండాల, మే 01, ప్రజాజ్యోతి**

గతంలో ఏజెన్సీ మండలాలను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి సంక్షేమాలు ప్రతి ఇంటికి చేరాలంటే కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం గుండాలలో జరిగిన ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశం ఆ పార్టీ అధ్యక్షులు ముత్యమచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరిక బలరాం నాయక్ తో పాటు పాయం వెంకటేశ్వర్లు పాల్గొనగా ముఖ్యఅతిథిగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రజలు అవకాశం ఇచ్చిన మాట నిలుపుకొని నాయకులు 4 నెలలు ఓపిక పట్టక తమపై తమ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పిన బిఆర్ఎస్ పార్టీ తిరిగి ఈ ఎన్నికల్లో కూడా ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. గుండాల మండల అభివృద్ధి తను మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ఆ తర్వాత ఏమి జరగలేదని గత 25 సంవత్సరాల క్రితం గుండాలకు రావాలంటే కాలినడకన వచ్చేదని ఈరోజు గంటల వ్యవధిలోనే గుండాలకు చేరుకోవటం జరుగుతుందన్నారు. గుండాల అభివృద్ధిని చూస్తే గుండాల గుండెలకు అద్దెక్కిపోతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంలో పాయం వెంకటేశ్వర్లు తో పాటు తను కేంద్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే పోలిక బలరాం నాయక్ తో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిలో తన పాత్ర ఎంతుందో ప్రజలందరికీ తెలుసని అన్నారు. 20 సంవత్సరాల క్రితం జరిగిన అభివృద్ధి విషయాలను గుర్తు తెచ్చుకున్నారు. మిత్రపక్షాలతో పాటు ఆనాడు వామపక్షాల సహకారం ఆనాడు బాటన కృష్ణన్న సహకారం తీసుకొని కరెంటు రోడ్లు భీముని పాదం, నిమ్మ వాగు చెరువులను అనేక అభివృద్ధిని ఏజెన్సీ ప్రాంత ప్రజల ఇబ్బందులు తెలుసుకొని చేశానని ఆయన గుర్తు చేశారు. గుండాల మండలానికి నాలుగు మూలల నుండి రహదారి సౌకర్యం పూర్తి చేసేంతవరకు తను శక్తివంతున లేకుండా కృషి చేస్తానని బలరాం నాయక్ ను గెలిపించినట్లయితే దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య, సీపీఐ డివిజన్ కార్యదర్శి పుల్లారెడ్డి, టీడీపీ జిల్లా నాయకులు వాసిరెడ్డి చలపతి రెడ్డి, టీడీపీ జిల్లా కార్మిక నాయకులు పోటు రంగారావు సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, టీపీసీసీ నాయకులు అనీల్ కుమార్, చందా సంతోష్, గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడెం ముత్యమాచారి, యువసేన మండల కో-ఆర్డినేటర్ ఖధీర్, టీడీపీ మండల అధ్యక్షులు తోలెం సాంబయ్య, టీడీపీ మండల కార్యదర్శి ఇల్లందుల అప్పారావు, టీడీపీ సమన్వయ కర్త ఇల్లందుల నరసింహులు, సీపీఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ మండలోజు కిరణ్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

**బూర్గంపహాడ్, మే 01, ప్రజాజ్యోతి:**

ఉపాధి కూలీలకు టెంట్ ఏర్పాటు చేయాలని వారికి మంచినీటి సౌకర్యం ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని జడ్పీ డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో జములా రెడ్డి అధ్యక్షతన అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులకు ఈజీఎస్ సిబ్బంది తో బుధవారం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు నీడ కొరకు టెంటు ఏర్పాటు మంచినీరు సదుపాయం ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజు ఈజిఎస్ స్టాఫ్ తో పాటు కార్యదర్శులు పర్యవేక్షించాలని తెలిపారు.



గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా మంచినీటి కొరత రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవితేజ , ఈజిఎస్ ఇంచార్జ్ ఈసీ వెంకట్, అని పంచాయతీ ఇలా కార్యదర్శి లు , ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ట్రాన్స్ జెండర్స్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి




**కొత్తగూడెం క్రైమ్, మే 1, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలలో స్వీప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాన్స్ జెండర్స్ కు జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించిన్నట్లు జిల్లా దివ్యాంగుల, వయోవృద్ధుల నోడల్ అధికారి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా పాల్గొని మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఓటరుగా నమోదైన ట్రాన్స్ జెండర్స్ ప్రతి ఒక్కరూ గుర్తింపు కార్డులతో వచ్చి తప్పకుండా ఓటు హక్కు ఉపయోగించు కోవాలని కోరారు. ఓటు ఉన్న వారిని ఓటింగ్ లో పాల్గొనే విధంగా ప్రోత్సహించి 100% పోలింగ్ అయ్యేవిధంగా కృషి చేయాలని, పోలింగ్ ప్రదేశాలలో షెడ్లు కార్పెట్లు మంచినీటి సదుపాయం వీల్ చైర్స్ సదుపాయం, ఆటో రవాణా సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఏం విద్యాచందన, జిల్లా దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్స్ ఎన్నికల నోడల్ అధికారి రంగారావు, డిపిఎం నాగజ్యోతి, ట్రాన్స్ జెండర్స్ గురువులు ఈశ్వరమ్మ, జానకి, సీత, లావణ్య పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అధినేత రోడ్ షో కోలాహలం

-విశేషంగా తరలొచ్చిన ప్రజలు



**టేకులపల్లి, మే 1, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల కేంద్రాల్లో సందడి నెలకొంది. బిఆర్ఎస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత భారీ విజయాన్ని కాంక్షిస్తూ బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బస్సు యాత్ర బోడు రోడ్ సెంటర్ నందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, ముఖ్య అనుచరుల ఆధ్వర్యంలో కెసిఆర్ భారీ చిత్ర పటానికి పాలాభిషేకం, గజామాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బానోత్ హరీ సింగ్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, నాయకులు రామనాయక్, కిషన్ నాయక్, చీమల సత్యనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## నర్మదా పుష్కరాలలో అన్నప్రసాదం

**ఇల్లందు, మే 1, ప్రజాజ్యోతి:**



మే 1 నుండి 12వరకు మహారాష్ట్రలో బ్రహ్మశ్రీ మెళ్ల చెర్వు పార్థసారథి ఆధ్వర్యంలో జరగనున్న నర్మదా పుష్కరాలలో భాగంగా బుధ వారం లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 హెచ్ రీజినల్ చైర్మన్, రాష్ట్ర మున్నూరు కాపు సంఘ నాయకులు లయన్ మిరియాల చంద్రమోహన్, లయన్ మిరియాల వినయలతలు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లా డుతూ నర్మద పుష్కరాలలో భాగంగా 12 రోజులపాటు జరిగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా 2 రోజులపాటు అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు లయన్ మిరియాల చంద్రమోహన్ తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వ ధర్మశాల, నాధర్ ఘాట్, ఓంకారేశ్వర్ లలో పుష్కరాలు జరుగుతాయని పేర్కొన్నారు.

## శ్రామికుల కార్మిక వర్గాల కోసం పోరాడేదే ఎర్రజెండా : మచ్చా రామారావు

**చర్ల, మే 1, ప్రజాజ్యోతి**



చర్ల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయం బి.ఎస్ రామయ్య భవన్ లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మేడే ఉత్సవాల్లో పాల్గొన్న మండల కార్యదర్శి మచ్చ రామారావు జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మిక, కర్షక ,రైతుల పక్షాన పోరాటం చేసేదే ఎర్రజెండా పార్టీ ఒకటేనని, అమెరికా చికాగో నగరంలో పుట్టిన ఈ ఉద్యమం, హక్కుల కోసం జరిగిన పోరాటంలో త్యాగాలకు, సమస్యల పోరాటాలకు మేడే సజీవ సాక్ష్యం, చికాగో నగరంలో చిందిన కార్మికుల రక్తం ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు ఎనిమిది గంటల పని దినం కల్పించిందని తెలియజేశారు. పాలక పార్టీలు ఓట్లు సీట్ల కోసం తప్ప సమాజ మార్పు కోసం పనిచేయడం లేదని దోపిడి నిర్మాణము, సమానత్వం ఎర్రజెండాలతో సాధ్యమని పేర్కొన్నారు . మహనీయుల ఆశయాలు ముందు తీసుకపోవడమే మేడే రోజు వారికి ఇచ్చే నిజమైన ఘన నివాళ్ళు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడువు గంటి సమ్మక్క,బందెల చంటి ,దొడ్డి హరినాథ వర్మ కారం నరేష్, టి.నాగమణి, పి. బాలాజీ, లక్ష్మి, వరలక్ష్మి, ఇతరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**చర్ల, మే 1, ప్రజాజ్యోతి**



చర్ల మండల కేంద్రంలో ఐఎన్టిసి, సిఐటియు, ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలని ఆవిష్కరించి మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శ్రమజీవుల హక్కుల కోసం ఎందరో కార్మికుల విరోచిత పోరాటాలకు ఫలితంగా ఈ రోజున కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని అనుభవిస్తున్నారని, విద్యా ,ఉపాధి వైద్యం, పంటలకు గిట్టుబాటు ధర, కార్మికులకు కనీస వేతనం అమలు చేయగలిగితే దేశంలోనే ఎటువంటి అసమాన తలకు, తావు ఉండదని పేర్కొన్నారు. ఐఎఫ్ టి యు యూనియన్ నాయకులు రెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గం చైతన్యవంతంగా మేడే స్ఫూర్తితో హక్కులకై పోరాడాలని పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలని, ఈ 138వ మేడేను ఘనంగా నిర్వహించామని అన్నారు. ఎందరో కార్మికుల పోరాటాల వల్ల వారి ప్రాణ త్యాగాల వల్ల కొన్ని వేల మంది కార్మికుల జీవితాలలో ,బానిసత్వలు, తొలిగి అదనపు పని భారం తగ్గి, 8 గంటల పని అమలులోకి వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమల మురళి కృష్ణ, ఎంపీటీసీ మడకం పద్మజ, జోగారావు, నాగరాజ్, సిఐటియునాయకులు సంపత్ కుమార్, అశోక్, చంటి, ఐఎఫ్టియు నాయకులు కౌశిక్, మోహన్ రావు, సాయికుమార్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రదర్ షఫీని సన్మానించిన డా. జమాల్ ఖాన్

**భద్రాచలం, 01 మే, ప్రజాజ్యోతి**




ప్రముఖ మోటివేషన్ వ్యాఖ్యాత మిలియన్ వీక్షకుల అభిమాని బ్రదర్ షఫీ హైదరాబాద్ నుండి ఒరిస్సాలో ఉన్నటువంటి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ప్రాముఖ్యతను మీడియా మాధ్యమాల ద్వారా చూసి హాయ్ అన్న ప్రత్యక్షంగా చూసేందుకు బుధవారం ఒడిస్సా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా మోటు తాలూకా ఇస్మాయిల్ నగర్ లో ఉన్న జమాల్ ఖాన్ ఆయుర్వేద ఆశ్రమానికి వచ్చి నారు. యూట్యూబ్ ఛానల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన మోటివేషన్ వ్యాఖ్యాత షఫీ జమాల్ ఖాన్ సంతోషించి అతనికి తమ ఆయుర్వేద ఆశ్రమ సిబ్బందితో పాటుగా వైద్యుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. బ్రదర్ షఫీ మాట్లాడుతూ భగవం తుడు సృష్టించిన జీవకోటి ప్రాణుల్లో మానవజన్మ ఎంతో ఉత్తమమైనది ఉన్నతమైనదని పేర్కొన్నారు. మనిషిలో అతి ప్రమాదమైన వ్యాధి ఏదైనా ఉందంటే అది గర్వం మాత్ర మే అని అన్నారు. గర్వంతో మనిషి విచక్షణ కోల్పోతాడని ఎదుటివారిని హీనంగా చూస్తూ పైశాచిక ఆనందం పొందే తత్వం అలబడుతుందన్నారు. కష్టాల్లో ఉన్న సాటి మనిషిని ఆదుకొని కాలే కడుపుకు అన్నం పెట్టి ఓదార్చే గుణం కలిగిన ప్రతి ఒక్కరు గొప్ప వారు ఉన్నతమైన వారేనని అన్నారు. జమాల్ ఖాన్ సేవలు యూట్యూబ్ లో చూసి వందల వేలమందికి ఆయు ర్వేద చికిత్సలు చేసి మొండి వ్యాధు లను నయం చేసి వారి ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా సాయం చేస్తూ వచ్చిన ప్రతి రోగికి కడప నిండా భోజ నం పెట్టి ఆకలి తీర్చుతూ ఆయుర్వే దంతో వ్యాధులు నయం చేస్తూ ఎంతో పుణ్యఫలాన్ని పొందే ఒక వ్యక్తి ఎలా ఉంటాడో చూడటానికే తాను ఎంత దూరం వచ్చానని చెప్పారు. ఇక్కడికి వచ్చి ఆశ్రమాన్ని చూసి సిబ్బంది ఆదరాభిమానాలను చూరగొనడం జరిగిందన్నారు. భగవంతుడు ఐశ్వర్యానికంటే ఆరోగ్యాన్ని ప్రసా దించే ఈ సృష్టిలో అందరూ సంతోషంగా ఉండగలు గుతారని ఐశ్వర్యం కంటే ఆరోగ్యమే గొప్పదని ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని రానున్న కాలంలో ఆయుర్వేదం యొక్క ఉపయోగాలు ఆవశ్యకత భావితరాలపై ఉందని ఆయుర్వేదాన్ని కాపాడుకోవాలని ఇటువంటి ఉదార ఉన్నత స్వభావాలు కలిగిన వైద్యులు చాలా అరుదుగా ఉంటారని వీరి వారసులను మనం ప్రోత్సహించా లని ఆయన కోరినారు. ఈ కార్య క్రమంలో హైదరాబాదుకు చెందిన డాక్టర్ ఖజార్, మోయిన్, సిరాజుల్ హక్, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ ఇమ్రాన్ ఖాన్, అబ్రార్ ఖాన్, వహీదుల్లా ఖాన్, రాజు రానా, జాన్ సుందర్, శేఖర్, నటరాజ్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక కర్షకులారా ఏకమవుదాం, మతోన్మాద బీజేపీని ఓడిద్దాం

## టీపీజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య

**దుమ్ముగూడెం, మే 1, ప్రజాజ్యోతి:**

దుమ్ముగూడెం మండలం, ములకపాడు సెంటర్లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమాన్ని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, సిఐటియు జిల్లా కోశాధికారి జి. పద్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ.. ప్రపంచ కార్మికులారా కర్షకుల్లారా ఏకంకండి, మనదేశంలో గత పది సంవత్సరాల నుండి గద్దెనెకి కూర్చున్న మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులను ఈనెల 13 వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**కార్మిక సోదరి సోదరులారా..** మేడే పోరాటస్ఫూర్తితో పెట్టుబడిదారుల పాలకవర్గాల దోపిడీ దాడులు అనిచివేతలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకుంటూ, వర్గ ఐక్యతను కాపాడుతున్న శ్రామిక ప్రజలకు రైతులకు వ్యవసాయ కార్మికులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ మే డే శు భాకాంక్షలు తెలియజేస్తున్నాం, 1886 మే 1న అమెరికా చికాగో నగరంలోని హే మార్కెట్లో 8 గంటల పని దినం కోరుతూ లక్షలాదిమంది కార్మికుల ప్రదర్శన పై ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రధాన కారులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు ఈ దాష్టి కానీ మేడే పోరాట వీరుల వీరోచితంగా ప్రతిఘటించారు, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని దినం కోసం కార్మిక హక్కుల రక్షణకై మేడే పోరాటంలో తమ ప్రాణాలను రుణపాయంగా అర్పించారు అలాంటి అమరవీరుల స్ఫూర్తితో మన కార్మిక కర్షకులు హక్కులను కాపాడుకుందాం అని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాకు 12 గంటల



పని వద్దు ఎనిమిది గంటలే ముద్దు అని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని నరేంద్ర మోడీకి హెచ్చరిక చేశారు. నీకు రానున్న ఎన్నికల్లో కార్మికులు కర్షకులు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక బూటక హామీలు ఇచ్చి ఇంతవరకు ఒకటి అమలు చేయలేదని వారు ఈ 138 వ మేడే దినోత్సవ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు యలమంచి శ్రీనుబాబు, రైతు సంఘం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ, సిఐటియు మండల నాయకులు కమలాదేవి, నరేష్ ,ప్రకాష్, మీనాక్షి, రమణ ,సి హెచ్ రాంబాబు, మహమ్మద్ బేగ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ సాంబశివరావు, బైరెడ్డి సతీష్, సరియం ప్రసాద్, మడకం మహేంద్ర నాథ్, వీర్రాజు, కల్లూరి వెంకటేశ్వర్లు గుడ్ల రామ్మోహన్ రెడ్డి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి



**మణుగూరు రూరల్, మే 1, ప్రజాజ్యోతి**

కార్మిక సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు చేయాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ -1535 భద్రాద్రి పవర్ ప్లాంట్ రీజినల్ ప్రెసిడెంట్ వి.ప్రసాద్ పిలుపునిచ్చారు. పినపాక మణుగూరు మండలాల సరిహద్దుల్లో గల బిటిపిఎస్ కర్మాగారం ఎదుట గల టిఎస్పిఈయు -1535 జెండా దిమ్మ దగ్గర బుధవారం మేడే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మే డే జెండాను ఎగిర వేసి అనంతరం కార్మికుల ఉద్దేశించి ప్రసంగించారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక హక్కులను సాధించుకోవాలని పేర్కొన్నారు. స్థానిక కర్మాగారం లోని సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రామచంద్ర, స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఏ. వెంకటేశ్వర్లు, సిద్దుల హుస్సేన్, కోశాధికారి, పి.శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్డీ.రఫీ, నాయకులు జి.రవికుమార్, నరసింహ, వీరబాబు, జాన్ రెడ్డి, సురేష్, శోభన్, రవిచంద్ర, కృష్ణవేణి, రమణ తదితరులు పాల్గొన్నారు.